ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ,
చిక్కడపల్లి మెయిన్ రోడ్,
హైదరాబాద్-20

ఈవారం గ్రహఫలం

6-9-1964 మొదలు 12-9-1964 వరకు

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

ఆర్థిక విషయాలలో మీకు తగినంత సంతృప్తి లభిస్తుంది. వ్యాపార విషయంలో మీరు చేయదలచే మార్పులు కాలయే వారాలలో కార్యరూపం కాల్చగలవు. ప్రస్తుతము నిరోగుణుగా నున్నవారు వారికి తగిన వృత్తిని గాని, ఉద్యోగమునుగాని స్వీకరించే పరిస్థితులు ఈ వారంలోనే ఏర్పడగలవు. కవులూ, కళాకారులూ, సాంకేతిక నిపుణులూ, ప్రజాజీవితమునకు యోగ్యమన్నవలకు పాత్రులుకాగలరు. కోర్టు వ్యవహారములూ, రాజకీయ నాయకులతోనూ, ప్రభుత్వోద్యోగులతోనూ, చేసే సంప్రదింపులూ, తప్పక సఫలీకృతం కాగలవు. స్పెక్యులేషన్ కూడా ఫలరహితం కాజాలదు. ఈ వారములో మొదటి రోజు, చివరిరోజు మీ రసకున్నంత అనుకూలతను సాధించకపోవచ్చును. కాగా మిగిలిన రోజులలో మీ ఆశయాలు తప్పక నిద్ధించే సూచనలే ఉన్నవి. కొలది అనారోగ్య పరిస్థితులు, శరీర శ్రమ తప్పకపోవచ్చును.

వృషభం

కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2

వృత్తులూ, ఉద్యోగాలూ, సాఫీగానే నడచి పోతుంటాయి. కాని వాపారరంగంలో మాత్రమేకొలదియిబ్బందులు కలిగే అవకాశముంది. ఆర్థికంగా మీరు యిబ్బంది పడాల్సిన అవసరం లేకపోయినా దానితో మీరు సంతృప్తిపడి సుఖంగా జీవించగలిగే వీలుండదు. మీ కుటుంబములోని వ్యక్తులతోగాని, బంధు మిత్రులతోగాని కొలది భేదాభిప్రాయాలు తలెత్తే సూచనలు కనబడుతున్నాయి. ఆరోగ్య పరిస్థితి పరిపూర్ణ సంతృప్తి నియ్యజాలదనే చెప్పవచ్చు. కోర్టు విషయాలు వాయిదాపడటంచేత మీ మనస్సు చికాకునుంచి దూరంకాలేక పోతుంది. కాని మీకు ముఖ్య స్నేహితులైనవారూ, మీశ్రేయోభిలాషులూ, మీకు అండదండగా ఉంది మీ మనస్సుకు ఉల్లాసకరమైన వాతావరణాన్ని ఏర్పరచగలరు. వారం రానికి గాని మీరు చేసే ప్రయత్నాలలో సాఫల్యత కనబడక పోవచ్చు.

మిథునం

మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3

సాహిత్య కళా, వ్యాపార రంగాలు నిరాటంకంగా అభివృద్ధి పథాన నడుస్తుంటాయి. ఆర్థిక యిబ్బందులు యిదివరలోకంటె కొంతగానైనా మంచి తొలగి మీకు మనస్సంతృప్తినిచ్చే పరిస్థితులను కల్పించగలవు. కుటుంబంలోని వాతావరణం సాధారణంగా ముఖ్యాయకరంగానే ఉంటుంది. మీ ఆరోగ్యం మీకు తప్పక సంతృప్తిని కలిగిస్తుందనే చెప్పవచ్చు. వృత్తులలోనూ, ఉద్యోగాలలోనూ, ఉన్నవారు పరిస్థితులకు అనుకూలంగా ప్రవర్తించి నెట్టుకొనకపోతే కొంత చిక్కుల పాలయే సావకాశముంది. మీరు యింతకాలము స్నేహితులుగా భావిస్తున్న వ్యక్తులు మిమ్మల్ని నవ్వులపాలు చేయనిచో కొలదిగానైనా ప్రయత్నంచేయడంతో మీ మనస్సు చాలా వికలం అవుతుంది. కొంతమంది విరోధులు, వ్యతిరేకులు మీకేదైనా అపకారం చేయాలని ప్రయత్నించవచ్చు. కాని ఆటువంటి విషయాలలో మీరు ముందుగానే మెలకువతో ఉండటంచేత మీకు చెప్పుకోదగినంత చెడుగేమీ జరగదు. మొత్తంమీద యీ వారం మీకు శుభాశుభ మిశ్రమమైన ఫలితాలను మాత్రమే యివ్వగలుగుతుంది.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ప్రభుత్వాధికారులతోనూ, సమాజంలోని యితర ఉన్నతవ్యక్తులతోనూ మీరు చేసే సంప్రదింపులు యిప్పుడే కార్యరూపం కాల్చలేకపోవచ్చు. కాని మీ ప్రయత్నాల మాత్రం ఎన్నటికీవృథా కాజాలవు. ముందు వారంలోనైనా మీ ఆశలు నెరవేరే సావకాశముంది. వృత్తి ఉద్యోగ, వ్యాపార రంగాలలో మీ జీవితం నిస్సంశయంగా ముందుకు పోతూనే ఉంటుంది. ఆరోగ్యం కూడా మీకు తగిన అనుకూలతను కల్పించడం చేత మీరు మనశ్శాంతితో జీవించగలుగుతారు. స్పెక్యులేషన్‌లోనూ, కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ సంపూర్ణంగా విజయవంతులు కాగలరని చెప్పే సావకాశంలేదు. అత్యాశలకు పోకుండా చేతులో నున్న డబ్బును ఖర్చు చేయుచూడటంఏమంత యోగ్యంకాలేదు. యితరుల మాటలు నమ్మి ఏ కొత్త వాపారంలోనూ డబ్బు పెట్టుబడులకు ప్రయత్నించవద్దు. 7,8 తేదీలలో ఏదైనా శుభవర్తమానాన్ని అందుకోగలుగుతారు.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

వాపారరంగంలో ఏ ఒడుదుడుకులూ చెప్పుకోతగినంతగా ఉండవు. కాగా వృత్తి ఉద్యోగాలలో ఏకొలదిగానైనా సంతృప్తి కరమైన పరిస్థితులే ఎదురవుతూంటాయి. విద్యా, సాంస్కృతిక కళారంగాలలోనివారికి తగినంత ప్రోత్సాహం లభిస్తుందనే చెప్పవచ్చు. మిత్రులూ, బంధువులూ, మీ యెడల అన్నీ విషయాలలోనూ చేదోడు వాదోడుగా ఉంటూవస్తుంటారు. కుటుంబంలోని వాతావరణం సామాన్యసౌఖ్యాన్ని మాత్రమే మీకు అందజేస్తుంది. మీ ఆరోగ్యపరిస్థితి మీకు పూర్తి సంతృప్తి నివ్వలేకపోవచ్చు. ఆర్థికంగా మీరు యిబ్బందులపాలు కావలసిన అవసరం ఉండదు. కాని మీరు కోరుకున్న ప్రతి వస్తువుకోసమూ విరివిగా డబ్బు ఖర్చుపెట్టలేకపోతారు. లౌకిక విషయాలలో మీరు తగినంత జాగ్రత్త వహించి ఉండటమే మీకు అన్నివిధాలా శ్రేయస్కరం. స్పెక్యులేషన్‌మీకిప్పట్లో మంచిదికాదు.

కన్య

(ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2)

క్రీడారంగంలోనూ, సామాజిక, సాంస్కృతిక సారస్వత కార్యక్రమాలలోనూ, మీరు ఊహించి ఉండనంత విజయం లభించే సావకాశముంది. మీ కోరుకున్నంతధనమూ, సమయానికి మీ చేతికి అందుతూండటంచేతమీరీవారంలో విలాసవంతంగా కాలం గడపగలుగుతారు. స్పెకులేషన్‌లోనూ, లాటరీలోనూ, ఏ కొలదిగానైనా మీకు విజయం లభిస్తుందనే చెప్పవచ్చు. మీ వృత్తి, వాపార ఉద్యోగాలలో ఏవో కొత్తకొత్తమార్పులు తీసుకొని రావాలని మీమనస్సు ఉబలాట పడుతూండవచ్చు. కాని వాటికి తగిన పరిస్థితుల ప్రాబల్యం యీ వారంలో లభించదు. ఈ విషయంలో మరొక రెండు వారాలైనా మీరు వేచిఉండాల్సిఉంటుంది. తాత్కాలికంగా మీరు విశ్రాంతి లేకుండా పని చేయటంవల్లగాని, లేక దూరప్రయాణాల వల్లగాని అలసిపోకుండా ఆరోగ్యాన్ని కోల్పోవచ్చు. కాని వ్యతిరేక వాతావరణంకంటె అనుకూలతయే హెచ్చు బలమైనదిగా ఉండటంచేత మీ మానసిక ఆనందానికే మీలోటుండదు.

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

కుటుంబంలోని కొంతమంది వ్యక్తుల ఆరోగ్య పరిస్థితి అంత సంతృప్తికరంగా ఉండకపోవటంచేత 7, 8 తేదీలలో మీకు సుఖశాంతులు కొరతపడవచ్చు. తర్వాత అన్నివిధాలా మీకు ఆనందదాయకమైన పరిస్థితులే ఏర్పడగలవు. వృత్తి, ఉద్యోగాలలో మీ కిదివరలో కలగుతున్న ఆటంకాలు ఈ వారం రెండవభాగంలో తొలగిపోయే సావకాశముంది. సారస్వత కళారంగాలలో మీ మాటకు ఎదురుండదనే చెప్పవచ్చు. ఆర్థిక పరిస్థితి మీకు చాలా సంతృప్తి నియ్యగలుగుతుంది. కోర్టు వ్యవహారాలలోకూడా విజయమే సూచింపబడుతోంది. వ్యాపార విషయాలలో మీరు ఆశించినంత అభివృద్ధి సూచింపబడుతుంది. మీపై అధికారులనుండిగాని, రాజకీయ నాయకులనుండిగాని మీరు ఆశించే సహాయం లభిస్తుందనటంలో సందేహం లేదు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఆర్థికంగా చెప్పుకోదగినంత యిబ్బందులేవీ మీకు కలగవు. ఆరోగ్యం పూర్తిగా బాగున్నది అని అనుకొనే వీలులేకపోయినా మీకేవిధమైన ఆటంకాలూ కలిగించదు. ఈవారం మొదటి సగభాగంలో మీరు అనేక విషయాలలో ప్రగతిని సాధించే అవకాశాలు ఏర్పడగలవు. ఉద్యోగంలో ఏ కొంతయినా అభివృద్ధి, మానసిక సంతృప్తి సాధించబడగలవు. వృత్తులలోనివారూ, సారస్వత కళారంగాలలోనివారు ప్రజాభిమానానికి పాత్రులై భవిష్యత్తును గూర్చి మనస్సులో ఆశలు నింపుకొనవగలరు. మిత్రులనుండీ, భార్యవైపు బంధువులనుండీ ఏదోరూపాన సహాయం లభించే సావకాశం ఉంది. కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ మీకు తగినంత అనుకూలతయే లభిస్తుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఈ వారం యొక్క ఆద్యంతాలు మినహాయించి మిగిలిన రోజులు మీకు కొంతయినా ప్రోత్సాహాన్ని యివ్వగలుగుతాయి, మీరు ఊహించనిరీతిగా మీచేతికి డబ్బుఅంది మీ అవసరాలు తీరిపోతాయి. ఈ వారంలో విలువైన, వసువుల కొనుగోలు కుకూడాసావకాశం లేక పోలేదు. వారాంతంలో మీ విరోధులనుండి కాని యంత్ర పరికరాలవల్లగాని కొలది హానికలుగవచ్చు. మీకుటుంబంలోని వ్యక్తుల ఆరోగ్యపరిస్థితి తగిగట్టుగా ఉండక పోవడంచేత మీరు అందోళన తప్పక పోవచ్చు. వృత్తులూ, ఉద్యోగాలూ సామాన్య విజయంతో పురోగమిస్తూనే ఉంటాయి. కాని వాపారరంగంలోని ఆటంకాలు యింతట్లోనే తొలగిపోయే సూచనలు కనబడటంలేదు. ఎవ్వరితోనూ, ఏ విషయంలోనూ ఒప్పందాలు చేసుకోవడం యోగ్యంకాదు. స్పెక్యులేషన్‌కుఎంత దూరంగా ఉంటే అంత మంచిది

మకరం

ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2

వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలో ఆందోళనకరమైన పరిస్థితులే మీ ఏర్పడవు. కాని, కేవలం విజయవంతంగా సాగిపోతాయనే నమ్మకంలేదు. మీతోటి ఉద్యోగులతోగాని, పై అధికారులతోగాని, కుటుంబంలోని వ్యక్తులతోగాని వాదాలు తలెత్తి కొంత మనస్పర్థలకు కలిగించవచ్చు. అది సాధారణంగా మీ తొందరపాటువల్లనే కావటంచేత చివరికి మీ తప్పుమీరే దిద్దుకోవలసి వస్తుంది. మామూలుగానే డబ్బు కరుపోతున్నాయి. కాకినాడలో అయితే ఆమె చెప్పలేదు. ఇప్పుడోఒకప్పుడు చెప్పాలని కూడా అనుకొని వుండకపోవచ్చు. కాదు ఒక బాబు తల్లినని, మేఘాలవట్టిస్తూన్నా స్త్రీ కెగిరిచినా ఒక్కటే. దేవ్వ అనుకుంటుంగదుక.

మొదట్లో కొద్దిరోజులు యింటముంచుకున్న కాశీనాథ్ అయి వచ్చిన కాశీనాథ్‌కు ఉప్పు వేయదేసి రాపుతూ ఒక మాట చెప్పింది. సరిప్పుడు మూడో తెల దాటింద, మాటల సందర్భంలో మాట జారకుండుకు చింతించడమే గానుండా తాను భయపడ్డాడేమొ అనుకుంది.

మళ్లీ ఎందుకు రావడంలేదు. ఏలాంటి పట్టణాల్లో గూడా కాశీనాథ్ రాడనే నమ్మకం చేసుకోలేక పోయింది. బాబు ఉన్నాడని తన గతచరిత్ర తెలిసిందేమో నన్న భయం ఆమెకు చెన్నంటుకునే వుంది.

బ్రతికున్న భర్తకు-బాబుకు ద్రోహం చేశానని కుళ్ళిపోతున్న సమయంలో నమ్మకం కుదుర్చుకున్న కాశీనాథ్ నిగా ధరణ చూపినట్టు రాకపోవడం గోట మీదిరోకటి పోటులా అయ్యింది. అతడే రాని పక్షంలో దాని ఫలితం అనుభవించలేక తలబాదుకునేది ఎవరు? పురుష జాతి తూర్పార బట్టడం అలవాటైనా అనుకొని గాఢంగా నిట్టూర్చింది.

ఆ రోజే లంచిలైంలో గుండెలో రాయి పడింది. హృదయం బద్దలయింది. లోకమే చీకటయ్యింది. భూమి కృంగి పోయింది. ఇలా కుమారి మనోతీవ్రతను వర్ణించడానికి ఉపకరించే ఉపమానాలు వ్యర్థం అనేట్లు శారదోకబురు తెచ్చింది.

"అక్కయ్యా! ఆ ప్రక్క కలెక్టరు ఆఫీసులో పనిచేస్తున్న రామానాథ్ కాశీనాథో అయి ఉంటుంది పేరుపరిగా జ్ఞాపకంలేదుకాని అగుమస్తాకు ఆరు వేల వరదక్షిణ, గడియారం, సైకిలిచ్చి అత్తవారు పెళ్ళిచేసి యిచ్చారట. అన్నయ్య రాత్రే చెప్పాడు. విద్యావంతులైతే మాత్రం వరుల్ని కొనాలెంటమ్మా. అని అంది.

కుమారిఅనుమానందృఢపడేట్టువాళ్ళ ఫీసులో పనుక్కుంటే పక్షం రోజులు నిక్ లీవ్ మీద ఉన్నారని తెలిసింది. అదే కలవరంతో బాబుకు హాస్టల్లో డబ్బుకట్టి హరిప్రియయింటికెడితే అక్కడచంద్రం వ్యంగ్య ధోరణి. కాలేజీలో తోటివిద్యార్థుల జుగుప్సాకరమైన వాగ్ధోరణి. అంతా అయోమయంగా వుంది. ఎక్కడో కొమ్మిది గంటలు విప్పించాయి.

ఏ ముఖం పెట్టుకొని కాశీనాథ్‌ని నిలదీసి అడగగలను; పవిత్ర ఆధారాలేమున్నాయి. ఏమిటి స్త్రీ జీవితం? ఎటు ద్రిప్పితే అటుగాలిపోయే రెక్కవడవ వంటిదా? చిన్న పిల్లలుతమాషాగా ఆడుకునేగాలివడవడవ వంటిదా? జీవిత సాగరంలో తెలసీ-తులాసా కోరి స్త్రీల జీవితాలను కాగితపు పడవల్లా ఉపయోగించుకుంటోంది ఎవరు? మానసిక కొన్నత్యాలు పెరుగని సంస్కార రహితులైన చిన్న పిల్లల మనస్తత్వంగల కొందరు పురుషులేనా కారణ భూతులు.

స్త్రీ ఒక కాగితమా? కాగితాలలోని పలువని-మందపు రద్దీలవంటి రకాలేనా కొందరి ఆడజీవితాల పోలికలు. వంచిన తీరుగా వలచని కాగితంవంగకమానదు అలాగే అబలయనిపిలువబడుతున్న స్త్రీ గూడానా? చేయనేర్చిన పిల్లవాడు కాగితాల్ని పడవలుగా చేసి నీటి ప్రవాహంలో వదలక మానడు గదా! అట్లే పురుషుడుగూడానా? నాలాంటి చంచల మనుష్యుల్ని ఆ వర మేశ్వరుడు ఎందుకుసృష్టించాలి. చిన్న పిల్లలలాంటి పురుషుల ఆటలు నిరర్థకం సాగాల్సిందేనా? లేదా నాలాంటి వాళ్లు జీవితగ్రంథాల్ని ఎక్కడికక్కడికి చించి నహనమూ, శక్తిలేక గాలిలోకి వదలిపెడుతున్నారా? ఛీ ఛీ నేనొక కాగితపు పడవనై పోయానే.

ఈ పజీవ కాశీనాథ్‌ని ఒకరు మలుపులు తీర్చారు. మరొకరు ఏదో నిర్మాణం చేయప్రయత్నించారు. కొందరు నమూనాక్రింద జనకట్టి నానా విధాల అభిప్రాయ పడ్డారు. ఎటూగాక మధ్యలో అసంపూర్తిగా ఆగిపోయిన నా జీవితచిత్రం ఏమైపోను."

కన్నీళ్ళపరత్వం కుళ్ళిపోయా, ఒంటరిగా చుక్కల్ని చూస్తూ ఆలోచిస్తోంది కుమారి నాగమోహిని.

రాజమండ్రిగుండా ఎన్నో దివిటీలు పెట్రోమాక్సులు కారులుతీరి తనవైపే వస్తున్నాయి. సన్నగా సొన్నాయి వాయిద్యాలు. తాళమేళాల వింతధ్వనులు నిర్విరామంగా వినవస్తున్నాయి. జనం గుంపులుగుంపులుగా విరగబడి కేరింతలుకొడుతూ ఆ ఊరేగింపులో మునిగిపోయింది.

మోహిని కళ్లుమూసుకొని క్షణం సేపు దుఃఖాన్ని అవతలికినెట్టి పరీక్షగా చూసింది.

టాపీ లేని కారులో శోభాయమానంగా వెలిగిపోతున్న మూతన వధూవరులు కనబడించారు. నవ్వుకుంది. చేతిలో అక్షింతల లేదు. చెక్కిళ్ళనుంచి జారుతున్న కన్నీటిపూలుతప్ప.

ఎవరు? ఎవరా ఊరేగుతోంది. తనను అన్నివిధాల హరించిన కాశీనాథ్ అనే మహాశయుడు. అదృశ్య కోలాహలం చూడలేక చప్పున కళ్లుమూసేసుకుంది. హోలాహలము మ్రింగినట్టయ్యింది. శారద చెప్పిందిగుర్తు. ఈ లేనిన మహా సంగ్రామంలో తానిప్పుడు ఎవరితోనూ సంధిచేసుకోలేదు. కడుపులో కాల్చివ్వ రూపం వెయ్యకుండుంది. అజ్ఞాలో ఇళ్లో తాను ఎప్పుడో ఒకప్పుడు కలిసి పోక తప్పదు. అశాజనకములైన ఉదయకిరణాల్ని చూస్తూమురిసిపోతే అదృష్టం ఎంతో కాలం వుండకపోవచ్చు.

కథానిక:

కాగితపు పడవ

తుందా? ఒట్టి పొగడ్తలోడు".

ఒకడ్నిమించి మరొకడు. లక్షిమూడ వలిస్తైన ఏ ఆడదీ దమించకానీ దెప్పిపొడుపులు, ఇదేం పాడురోజు"అనుకుంటూ క్లాసులోకి పోయిమూర్చుంది.

అక్కడ ఏవో శృంగారపు పాటలు. ఆమెను ఉద్దేశించేవో కూనిరాగాలతో కుమారికి వినిపించేట్టుగా గొణుగుతున్నాడు పద్దనిమిదేళ్ళైనా నిండని ఓ కుర్రాడు.

ఇదేంపాడు మొగాళ్లు. ఒంటరిగా కనిపించిన ఆడదాన్ని యిలా చంపుకు తింటారు. అక్కడ చంద్రం వ్యంగ్య సంభాషణ. ఇక్కడ వీళ్లు. ఇంటిదారి పడదామనుకుంటే తోటి ముగ్గురు విద్యార్థినిలు ఎదురు రావడంతో కొంచెం ధైర్యం చిక్కింది.

క్లాసులు ప్రారంభమైనాయి. అప్పుడే మొదటిగంట గూడా కొట్టేశారు. అసేం ఆమె మనసుకు పట్టేట్టులేదు.

ఆఫీసులో శారద చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి. భగవంతుడు ఈ చంచల స్వభావుల్ని ఎందుకు సృష్టిస్తాడు. అతని కల్పనకూ, వన్నాగాలకు వాలాంటి వారేనా పాచికలు. కాలం చెక్కిన మైదానంలో ఎందరి ఆటలు కట్టినా ఆ ఈశ్వరుని ఆటలు సాగాల్సిందేనా? ఇలా విధిని నిందించుకుంటూ నిస్సహాయురాలిగా బస చేరుకుంది.

గదులన్నీ ఉదాసీన భావంతో తనసే వెక్కిరిస్తున్నట్లున్నాయి. ఎవో పుస్తకాల పుటలు మర్లేసింది. శాంతి లేదు, [illegible]

బద్ధం భాస్కరరెడ్డి

హృదయ కుహరంలో ఆరిపోని ఆవేదన అనే రాగాలా జ్వలిస్తూనే వుంది. అందుకే ఆమె కళ్ళల్లో గిర్రున నీళ్లు తిరిగాయి. కనీసం అతడు ఈరోజయినా రావాలి అనుకుంటూ వీణకు దగ్గరగా పోయి కూర్చుంది. ఏమీ తోచని సమయంలో దానిమీద మనసుకు తోచిన గీతాలు పాడుకోవడం అలవాటు. శ్రుతులు కలవడంలేదు. ఆమె ఆలోచనల్లాగానే తెగిపోతున్నాయి. అన్నీ అపస్వరాల అల్లర్లు, గుండెనదుముకొని ఎంత జాగ్రత్తగా వీణను మీటుతున్నా వ్రేళ్లు కంపిస్తూనే ఉన్నాయి. కరిగిన కలలు ఎండుటాకుల్లా కళ్ళముందు కదిలిపోతున్నాయి.

మోహిని, జీవితం, పెద్దదాన్లు పట్టింది అలాంటి వీణవల్లనే. కాశీవిద్యలతిదండ్రులు ఎందుకు నేర్పించారో? స్కూల్ ఫైనల్ చదివించారు. ఏఉద్యోగం వెలగబెడతానన్నో? చచ్చి బ్రతికిపోయారు. పాపిష్టి వెధవలు. ఇలా తన గతజీవితం స్మరించుకుంటూ దూషించడానికి ఎవరి విషయంలో నూ జంకదు. తనలాంటి దౌర్భాగ్యజీవులు ఆత్మస్థైర్యం లేనివాళ్లు ఎందరో ఉండరని ఆమె విశ్వాసం.

భూమి, చెప్పుకోతగిన వంశం, అందం, ఈ మూడింటికన్నా మించిన ఆస్తులు ఏం ఉండాలని ఓ పల్లెటూరి రాజకీయ నాయకునికిచ్చి పెళ్ళిజేశారు. వారిద్దరికి వయసులో చాలా తేడా వుంది. అయినా డబ్బు ప్రధానమనుకున్నవాళ్ళకి ఇటువంటి ఆలోచనలు అనవసరం గదా!

ఆయనగారికి సొద్దతామానం కావలసినవి ఏవో తగాదాలు, ద్వేషాలు తప్పితే హత్యలూ వాటి గొడవలు. వందలకొద్దీ స్నేహితులుకూడా. అంతేగాని, ఈ జీవితంలో భార్య - తల్లి, తండ్రి సంసారం ఏవీ అక్కర్లేదు. నిజానికి అసలు గ్రామోద్ధరణ తెలుసుకోలేని ఈతరహా పెద్దమనుషులు పూరూరా ప్రత్యక్షమవుతూనే వుంటారు.

"నా భార్య అందకత్తె, చదువుకుంది, సంగీతం తెలుసు. వీణ బాగా వాయిస్తుంది" అని ఎంతో మందికి తన గొప్పగా భావించుకొని భర్తపరిచయం చేయిస్తే కుమారి నాగమోహిని ఎలాంటి పెద్దమనిషినిగూడా చిన్నబుచ్చలేదు. ఎంత దయామయులైనా భార్య విషయంలో గొప్పలు చెప్పుకొని సంఘంలో అదొరకమైన గౌరవం సంపాదించుకోవాలనుకోవడం వంటి వెర్రితనం మరోటిఉండదని సంసారాలు చేస్తున్న చాలామంది మగాళ్ళకు తెలిసి ఉండదు.

ఈ ప్రపంచంలో ఏదైనా ఒక పదార్థం వ్యతిరేకగుణాల్ని కలిగివుంటుంది. ఒకనైపు పోలీస్ లేని అడ్డంలో మన్మథ రూపాల్ని ఎలాచూసు కుంటాం. అసంభవం. అట్లాగే మానవుడిలో గూడా ప్రేమ-అనుమానం శాపం - మోక్ష, కోపం-శాంతి, యిలా పరం పరలుగా ఎన్నో ఉన్నాయి.

హృదయం పెరుగని కుమారి భర్త విషయంలో గూడా ఒకపెద్ద మార్పు వచ్చింది. స్నేహితులు ఆతనిదగ్గర తమ ప్రాపకం సంపాదించుకోవాలని నాగమోహినిగూర్చి అడేవనిగా అడుగుతూ, సాగదుతూ ఏమేమో చెబుతూ వుంటే అనుమానించాడు భార్యను.

మనిషి పైభౌతికంగా దిగజారి పోయి విచ్ఛిన్నం గావడానికి దీనికి మించిన ఘాతంలేదు. ఇంతకన్నా వచ్చినసంపారాల్లు చిన్నబోతేది మరొకటి వుండదు అప్పుడే ప్రతిక్షణం లక్షంలేని పట్టింపులూ, రంధ్రాన్వేషణలు సాధింపులూ, మాటల్లో చూపుల్లో వక్రగతాలు వస్తూ ఉంటాయి అనుమానమనే అంకురం తన్నితాన్ని పెల్లగిస్తుంది. మనిషిని అధఃపాతాళానికిపట్టి పూర్తిచేస్తుంది.

కుమారి సంగీతం విని ముగ్ధుడైన వారిలో ఆ పూరి పూజారి ఒకడు. మీరి కుటుంబంలో వ్యక్తిగత విషయాల్లో గూడా ప్రవేశ మున్నవాడు. అతడు రావడానికి, రాకపోవడానికి ఎలాంటి నిషేధాలు వుండేవిగావు. అచనుపు కొద్ది పూజారి కోరికప్పుడు మామగారి అనుమతితో నీణ వాయించేది కుమారి. అస్తిగారు అనలే లేరు. మామగారు వృద్ధులు పూజారి అంటే గిట్టని పాలేరూ, తేనిబోని కబుర్లు కట్టు కథలు పూజారికుమారి విషయంలో అల్లి ఆమెభర్తకు వినిపించారు. మూర్ఖత్వం రెగిస్తుంది. మంచి వ్యతిరేకిస్తుంది. అల్లాగే జరిగింది. కుమారి అప్పటికే నిడుచూలాలు. ఇప్పేమీ పట్టించుకోలేదు. ఆ రాత్రే ఆమెను చితగొట్టాడు. భర్త అనుమానాల్ని దూరం చేసే వాదించి, కాపురంనిలబెట్టుకుందామనుకునే సమయంలో ఆమె ప్రసవించింది.

పుట్టినబిడ్డకు వాళ్ళింటి వారెవ్వరి పోలికలు లేవని మరోవితర్కం. బాబు పుట్టకతో యివన్నీ మాసి పోతాయను కుంటే, రోజురోజుకు హేచ్చుగావడమే గాని తగ్గు ముఖం పట్టలేదు. ఆకులు రాల్చుకున్న చెట్టులా శారీరకంగా మానసికంగా కుమారి ఎంతోకుమ్మించి పోయింది.

కొన్నాళ్లు యింటిపట్టునుండక ఏదో మునిగిపోయినట్టుశాంతికోసం యాత్రలు తిరిగి వచ్చాడు ఆమెభర్త. లాభంలేదు. ఆత్మవిశ్వాసం, జీవితం మీద నమ్మకం చెడిపోయిన మానవుడికి ఏ యాత్రా శాంతి నివ్వదు.

"ఈ పెళ్ళాంగాకపోతే మరో కతి. దేశం ఆడవాళ్ళకేం గొడ్డుపోలేదు. తరతరాలుగా వస్తున్న మా వంశ మర్యాదల్ని కీర్తి ప్రతిష్ఠల్ని మంట గలపుకుంటమా" అని ఒకనాడు ఆ పెద్ద మనిషి, కుమారికి విషం త్రాగించ ప్రయత్నించాడు. ఆమె పసిగట్టింది. తనకీ జీవితంలో అదృష్ట రేఖ ఎలా వుందో పరీక్షించుకుందామని బాబుతోసహా తెగించి బరువు కొచ్చింది నగరానికి.

'లోకం పర్షించకపోయినా ఫర్వాలేదు. బ్రతకడానికి బహుమానాలు. ప్రశంసలే కావాలనిలేదు. నా మనసుకు నచ్చింది చెరచేస్తుకున్నాను. ఆ ముళ్ళ కంపలాంటి కొంపనుండి బయటపడ్డాను.' అనుకొని తృప్తిపడింది కుమారి.

భార్య చనిపోవడమే ఆనందంగా భావించిన భర్త-సంస్కార రహితుడు, సంకుచిత స్వభావుడయినవాడికి భార్యా వియోగం అంటూవుంటుందా? ఏదో వాలుగూళ్లుతిరిగి వెతికి వేసారివానని అనిపించుకున్నాడు.

'నాగురించి ఎవరు పట్టించుకుంటారు. అస్తిత్వంవుంది. ఏనాడో ఒకనాడు ఉద్యోగం దొరక్కుండాపోదు. అనే విశ్వాసంతో ఉన్నగడ్డ కాస్తా అమ్ముకుని నగరంలో వొంటరిగా కాపురం పెట్టింది. పట్టణజీవితముందు ముందు దుర్భరమనిపించినా అలవాటు చేసుకుంది. కొన్నాళ్లు పోయాక ఆఫీసులో ఉద్యోగం దొరికింది. బాబు ఎదుగుతున్నాడు.

కాల ప్రవాహంలో ఎనిమిది సంవత్సరాల మట్టిదిబ్బల్లాంటి గడ్డురోజులు కరిగిపోయినై. బాబుకు అయిదోవేడు రాగానే తన చాంచల్య హృదయచ్ఛాయలు, నిట్టూర్పుల వేడిగాలులు అంతగా అతనిమీద పడగూడదని హాస్టల్‌లో చేర్పించింది, తానిప్పుడు నైట్ కాలేజీలో చదువుకుంటుంది. విధివశాత్తు కాశీనాథ్ ఆసరాఒకటి దొరికింది.

వారంరోజులనుండి అతను రావటమే లేదు. శారదమాటల్లో ఎంత సత్యం వుంది? తప్పకుండావస్తారు. ఛీ ఏవిటీ సందేహాలు. అనుకొని అంతటి ధారుణ విషాదగాథకు మూలంఅయిన వీణతీగల పాముల్లా- వీణ ఒక పుట్టలాతోచింది. బాబుగూడా దగ్గర్లోలేడు. ఏదోభయం ఆమెను కలచివేస్తుంటే వీణను అటుగా నెట్టి వేసింది.

* * *

ఎవరిస్నేహం ఎలాంటి అనుభూతుల్ని కలిగిస్తుందో తెలియదు గుడ్డివాడు తాపెక్కినారైలుబండి దిగకుండా వుంటే దానిగమ్యం - నిలకడ ఎక్కడో వాడికేం తెలుసు, గాలిపటాన్ని గాలిపటమే తెగవేయాలా? కాని, గడ్డ, పిట్టదాన్ని దారంనుండి వేరుచేయలేవు?

ఆ కాశీనాథ్ దికల్టర్ ఆఫీసులో పెంపరరీ ఉద్యోగం. ఆమెకు కలిగిన పార్కులోని పరిచయం జీవితంలోకి గూడా చొచ్చుకునివచ్చింది. కుమారి అబలత్వం తలవాల్చుకుంది. వీలైనంత వరకు కుమారే ఆయనకి డబ్బు సర్దుబాటు చేస్తుండేది. దాంతో ఒకరిపై మరొకరు నమ్మకాల దొంతర్లను పేర్చుకున్నారు. విశ్వాసాల గొలుసుల్ని తగిలించుకున్నారు. నిరీక్షణలు నేర్చుకున్నారు.

జీవితంలో ఏదో సాధిద్దామని కావలసిన వారిని కాలదన్నివచ్చిన రాను ఏదీ సాధించలేక ఓడిపోతున్నట్టు తెలుసుకుంది. శారదాబాబు అన్వేషించింది. అంతు చిక్కని శక్తి ఏదో తనవలపై కూర్చుంది. పాతాళంలోకి దిగజారుతుంది. అయినా బాబును మరచిపోతేను. సమాజమే అనుకొని సమాధాన ఎంతో కాలం వుండకపోవచ్చు.

తిరుగుడు తలవ్రాతలు

శివ రేణి తరావాయి!

వస్తువులు అమ్ముకం జరుగుతాయి. అక్కడ పడ్డప్పుడు పడ్డదు. వస్తువు నాదు, కి. భరీదు డబ్బులో చేసి సోతాడు జాయిలీ పొరుడు. మన దేశంలో అయితే మ్మకం బంద్ అయి 'డిబ్బ' గైర్‌వాజిబ్ కాగలదు. సంమంధాని విపరీత లైంగిక ప్రవృత్తి నివారించేయడానికి పూర్వీకులు సానివంశాలు పెంచి. వ్యభిచారం 'ఖుల్లా' చేశారు. ఊరోజుల్లో వ్యభిచారగృహాలు బంద్ కాగానే సాంసారికగృహాలు అనబడేవాటిలో వ్యభిచారం ఖుల్లా అవుతోంది. మద్యపానం నిషేధిస్తే, నిషేధం వెనకాలే అనియమం ఖుల్లా అవుతోంది. అత్తగారు డబ్బులివ్వడం మానేస్తే. కోడలు భర్తవద్ద డబ్బు తీసుకొని తన స్వంత ఖర్చు ఖుల్లా చేస్తుంది. ఏదైనా ఒకటిబంద్ అయితే, మరోదారిని అదే ఖుల్లా అవుతుంది. ఏదైనా ఎక్కువగా ఖుల్లా వుంటే అది బంద్ చెయ మనే ఘోష పెరుగుతుంది. సమాజానికి ఏకీకటీ చాలాకాలం దుర్చిం చదు. మార్పులవాలి. అందుకే యీ గందరగోళాలు ఎన్నో పుడతాయి. సరిస్తాయి.

ఆహారాలేమి సమస్య పెరిగితే, ఏదైనా ఎందుకు బంద్ చెయ్యాలి? ప్రపంచంలో అన్ని పనులూ మానేస్తే, ఆహారం పెరుగుతుందా? పేదరికంతగా వుంటే దాన్ని పెంచడానికి ప్రయత్నం చెయ్యాలి. కృషి చెయ్యాలి. ఆహారం దాచేసుకుని బంద్ చేసుకున్న దుకాణదారు గృహం బలవంతంగానైనా ఖుల్లా చేసి తినాలి. ఆదిపోయి మనమే అన్ని పనులూ మానేస్తే, అది సవ్యమైన నిరసనా? అసలు బంద్ అన్న పదం యీ నిరసన ఉద్యమానికి తగ